క్లుప్తంగా

ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డుకు సన్మానం



సన్మానిస్తున్న సీపీ శ్రీనివాసులు

మంచిర్యాలక్రైం: మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న ఎండీ మన్సూర్ అహ్మద్ ఉద్యోగ విరమణ పొందాడు. రామగుండం కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో సీపీ శ్రీనివాసులు గురువారం ఆయనకు పూలమాల వేసి సన్మానించి జ్ఞాపిక అందజేశారు. సీపీ మాట్లాడుతూ మన్సూర్ అహ్మద్ సేవలు మరువలేనివని కొనియాడారు. అడిషనల్ డీసీపీ రాజు, ఎస్బీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్‌రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



అవగాహన కల్పిస్తున్న విశ్వేశ్వర్‌రావు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని రాముని చెరువు వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మానసిక వైద్య నిపుణుడు, డాక్టర్ అనిశెట్టి విశ్వేశ్వర్‌రావు అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ వాకింగ్ చేయడం వల్ల ఆరోగ్యంతోపాటు మానసికోల్లాసంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి కృష్ణ, అసోసియేషన్ అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు ఆకుల సత్తన్న, బుర్ల గ్యాని, కార్యవర్గ సభ్యులు, సలహాదారులు కమల మనోహర్‌రావు, అడ్వకేట్ చిందం మొగిలి పాల్గొన్నారు.

పోలీస్ ఉద్యోగం చేస్తూనే టీచర్ కొలువు



శిరీష్

దండేపల్లి: మండల కేంద్రానికి చెందిన ముష్కె శిరీష్ పోలీస్ ఉద్యోగం చేస్తూనే టీచర్ కొలువు కొట్టాడు. బీఎస్సీ, బీఈడీ పూర్తిచేసిన శిరీష్ 2012లో డీఎస్సీ పరీక్ష రాయగా అర్హత సాధించలేదు. అదే సంవత్సరంలో జరిగిన పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో టీఎస్పీఎస్‌లో పోలీస్ కొలువు సాధించాడు. 2018లో హెడ్ కానిస్టేబల్‌గా పదోన్నతి పొందాడు. కాగా,ఎప్పటికైన టీచర్ కొలువు సాధించాలనే తపనతో ఓవైపు పోలీసు ఉద్యోగం చేస్తూనే డీఎస్సీ పరీక్ష రాశాడు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో 75.47 మార్కులతో జిల్లాలో 6వ ర్యాంకుతో డీఎస్సీకి అర్హత సాధించాడు. ఈనెల 9న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయ కొలువు నియామక పత్రాన్ని అందుకున్నారు. టీచర్ వృత్తి చేపట్టాలనుకున్న నా చిరకాల కోరిక నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని శిరీష్ పేర్కొన్నాడు.

జోరుగా పూల వ్యాపారం



కాంటా చౌరస్తా వద్ద అమ్మకాలు సాగిస్తున్న వ్యాపారులు

బెల్లంపల్లి: సద్దుల బతుకమ్మ సందర్భంగా గురువారం బెల్లంపల్లిలో పూల వ్యాపారం జోరుగా సాగింది. తంగేడు, గునుగు, సీతమ్మ జడ, కలువ, చామంతి, బంతి, టేకు, కట్ల పూలను వ్యాపారులు గ్రామీణ ప్రాంతాల్లో నుంచి తెచ్చి అమ్మకాలు చేపట్టారు. కిలో రూ.120 నుంచి రూ.200 వరకు విక్రయించారు. ధర ఎక్కువైన పూలను కొనుగోలు చేయడానికి మహిళలు ఆసక్తి చూపారు. కాంటా చౌరస్తా వద్ద నుంచి పాత బస్టాండ్ చౌరస్తా వరకు రోడ్డు పక్కన పూల అమ్మకాలు సాగాయి. బజారు ఏరియా ప్రాంతం రద్దీగా మారింది.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

వేమనపల్లి: మండలంలోని కల్మలపేటలో టీజీబీ, నీల్వాయి, నాబార్డు ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఆర్థికఅక్షరాస్యతపై గురువారం అవగాహన కల్పించారు. బ్యాంకు పరిధి కొనసాగుతున్న వివిధ పథకాలు, పంట రుణాలు, పలు లావాదేవీల గురించి మేనేజర్ శివశంకర్ వివరించారు. బీమా పథకాల గురించి ఎంపీ రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం సభ్యులు ఆటపాటల ద్వారా వివరించారు. బృందం సభ్యులు వెంకటేశ్, రియాజ్ ఉన్నారు.

చీరలు పంపిణీ

తాండూర్: సద్దుల బతుకమ్మ వేడుకలు పురస్కరించుకుని తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో పేద మహిళలకు మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకుడు సిరంగి శంకర్ గురువారం చీరలు పంపిణీ చేశారు. తన సొంత ఖర్చుతో 3 వేల చీరలు కొనుగోలు చేసి అందజేసి ఉదారతను చాటుకున్నారు.

సద్దుల సంబురం



దండేపల్లి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జైపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చెన్నూర్ ఆర్యవైశ్య సంఘంలో..



జైపూర్: బతుకమ్మలతో మహిళలు



జన్నారం: బతుకమ్మలతో మహిళలు



బెల్లంపల్లి: బతుకమ్మను తీసుకెళ్తూ..



కాసిపేట: సోమగూడెంలో..



దండేపల్లి/నెన్నెల/జన్నారం/మంచిర్యాలటౌన్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/కోటపల్లి/మందమర్రిరూరల్/జైపూర్/భీమారం/బెల్లంపల్లి/తాండూర్/కాసిపేట/చెన్నూర్/భీమిని/లక్సెట్టిపేట: జిల్లావ్యాప్తంగా గురువారం సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. కూడళ్ల వద్దకు చేరుకుని బతుకమ్మల చుట్టూ వలయాకారంలో తిరుగుతూ లయబద్ధంగా చప్పట్లు కొట్టి ఆడిపాడారు. బతుకమ్మ..బతుకమ్మ ఉయ్యాల్లో అంటూ పాడి సందడి చేశారు. యువతులు డీజే పాటలకు కోలాటాలు వేస్తూ నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం సమీపంలోని వాగులు, చెరువుల్లో బతుకమ్మల ను నిమజ్జనం చేశారు. తర్వాత ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కాసిపేట మండలం సోమగూడెంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, దండేపల్లిలో బతుకమ్మ వేడుకలను మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు తిలకించారు.



బతుకమ్మతో యువతి



మంచిర్యాలటౌన్: బతుకమ్మ చిన్నారులు, పెద్దలు



జన్నారంలో..



బెల్లంపల్లిలో..




తాండూర్: మాదారం వద్ద..



కోటపల్లిలో..



లక్సెట్టిపేట: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



హాజీపూర్ మండలకేంద్రంలో..



భీమారంలోని పోటువాడలో..



హాజీపూర్ మండలం పడ్తనపల్లిలో..



భీమారంలో..



కన్నెపల్లి మండలం జన్కాపూర్‌లో..



చెన్నూర్ సీతారాంతోట కాలనీలో..



ఆర్కే 6 కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

శ్రీరాంపూర్ ఏరియాలో..

శ్రీరాంపూర్: సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. కంపెనీ ఆధ్వర్యంలో కృష్ణాకాలనీ శాంతి మైదానంలో జరిగిన వేడుకల్లో మహిళలు పాల్గొని ఆడిపాడారు. ఏరియా జీఎం బి.సంజీవరెడ్డి– రాధాకుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతి ప్రదానం చేశారు. సివిల్ డిపార్టుమెంట్ వారు తయారు చేసిన పెద్ద సైజు బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుర్తింపు సంఘం ఏరియా కార్యదర్శి ఎస్కే బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సేవా సెక్రెటరీ కొట్టె జ్యోతి పాల్గొన్నారు. వీటితో పాటు ఆర్కే 8 కాలనీ మైదానం, శ్రీరాంపూర్ కాలనీ, నస్పూర్ నాగార్జున కాలనీల్లోని కార్మికవాడల్లో మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. సింగరేణి, మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



శ్రీరాంపూర్ వాటర్ ట్యాంక్ ఏరియాలో బతుకమ్మలతో మహిళలు

వైభవంగా నవరాత్రోత్సవాలు



జన్నారం: అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

చెన్నూర్‌రూరల్: దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆయా మండపాల్లో కొలువుదీరిన అమ్మవారికి మహిళలు, యువతులు పూజలు చేస్తున్నారు. మండలంలోని సుద్దాల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద గురువారం కన్యక సుహాసిని పూజ నిర్వహించారు. మహిళలు తరలివచ్చి పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు వస్త్రాలను అందజేశారు.

జన్నారం: శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు ఎరుపురంగు చీరతో దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. నేతకాని మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్ నేత ప్రత్యేక పూజలు చేశారు.

తాండూర్: తాండూర్ శివాలయంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవికి భక్తులు పూజలు చేశారు. అమ్మలగన్నమ్మకు 108 రకాలతో తయారు చేసిన నైవేద్యాలను తీసుకువచ్చి మహిళలు సమర్పించారు. సల్లంగా చూడాలని మొక్కుకున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

భీమిని: కన్నెపల్లి మండలం వెంకటపూర్ పరిధిలో అక్రమంగా బొలారో వాహనంలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గురువారం పట్టుకున్నట్లు ఎస్సై గంగారాం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. కన్నెపల్లి మండలం సూర్జపూర్‌కు చెందిన ఇందూరి లక్ష్మణ్ నుంచి 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కుమురం భీం జిల్లా కాగజ్‌నగర్‌కు సయ్యద్ జావిద్ కొనుగోలు చేశాడు. బొలారో వాహనంలో బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నామని ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సౌండ్ బాక్స్‌లు పంపిణీ



సౌండ్ బాక్స్‌లు అందజేస్తున్న మాజీ జెడ్పీటీసీ

వేమనపల్లి: బతుకమ్మ వేడుకల సందర్భంగా మాజీ జెడ్పీటీసీ ఆర్.సంతోష్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాబీర్‌ఆలీ ఆధ్వర్యంలో మహిళలకు సౌండ్ బాక్స్‌లను గురువారం కానుకగా అందజేశారు. గ్రామాల్లో సుమారు రూ.11.40 లక్షల విలువైన 40 సౌండ్ సిస్టమ్ సెట్లు పంపిణీ చేశారు. ఇందులో నాగారం యువజన నాయకుడు ముల్కల సత్యనారాయణ రూ.2 లక్షల విలువైన ఆరు సౌండ్ బాక్స్‌లు అందించారు. నీల్వాయిలో మాజీ సర్పంచ్ గాలి మధు, ములకలపేటలో మాజీ వైస్ ఎంపీపీ ఒడిశ్ల రాజన్న, కామెర గణేశ్ ఆధ్వర్యంలో, కొత్త కాలనీ దస్నాపూర్‌లో మాజీ సర్పంచ్ కొమురం రమేశ్, నాయకులు వెంకటేశ్ గౌడ్, రాజేశంగౌడ్, కొత్తపల్లి, వేమనపల్లిలో మాజీ సర్పంచ్ తోకల రాంచందర్, మాజీ ఎంపీపీ కుర్రు వెంకటేశం ఆధ్వర్యంలో సౌండ్‌బాక్స్‌లు పంపిణీ చేశారు. నాయకులు పురుషోత్తం, చందు, రమేశ్, వినోద్‌రెడ్డి, మధుసూదన్, దుర్గయ్య, పున్నం, మల్లయ్య, శంకర్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతదేహం గుర్తింపు

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని రైల్వే ఫ్లెఓవర్ బ్రిడ్జి సమీపంలో ఈనెల 9న రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై పత్రికల్లో వచ్చిన వార్త కథనం ఆధారంగా కుటుంబ సభ్యులు గుర్తించినట్లు జీఆర్పీ ఎస్సై మహేందర్ గురువారం తెలిపారు. పాత మంచిర్యాలకు చెందిన దొడ్డిపట్ల స్వామి(49) ఇస్త్రీషాపు నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య విజయ, ఇద్దరు కుమారులు సాయినవీణ్, సంజు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని జీఆర్పీ ఎస్సై తెలిపారు.

మంత్రి ఉత్తమ్‌కు ఓదార్పు



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి: రాష్ట్రమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి దశదినకర్మ గురువారం హైదరాబాద్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరై దివంగత పురుషోత్తమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేశారు. మంత్రికి ఎమ్మెల్యే ఓదార్చి ధైర్యం చెప్పారు.

పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

మంచిర్యాల క్రైం: జిల్లా కేంద్రంలోని కాలేజీరోడ్‌లో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశామని టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. ఈ దాడిలో రూ.73,470 నగదు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. తదుపరి విచారణ నిమిత్తం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు పేర్కొన్నారు. దాడిలో టాస్క్ ఫోర్స్ ఎస్సై లచ్చన్న పాల్గొన్నారు.